సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..
సత్తుపల్లి ఆర్సీ, వేంసూర్, తల్లాడ, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి & మధిర రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






శుక్రవారం 27, సెప్టెంబర్ 2024 8 పేజీలు


# బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ లు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం పై ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లోని డంపింగ్ యార్డులో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు వంటివి, ప్లాస్టిక్ మెటీరియల్ లోను రీసైక్లింగ్ చేయ వచ్చునని, రీసైక్లింగ్ చెయ్యలేనివి వివిధ దశలలో బయటకు వస్తాయన్నారు.అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో బయోమైనింగ్ ప్లాంటును ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్ రావు, మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నివారణ అధికారి రవీందర్, నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల శిక్షణలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)- మండల కేంద్రం అశ్వారావుపేటలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ్ పేరున కల్లుగీత సమయంలో అనుకోని ప్రమాదాలు సంభవించకుండా ప్రత్యేకంగా రూపొందించి బడిన కాటమయ్య కిట్‌ల ద్వారా చెట్టు ఎక్కే విధానం గురించి ఈ శిక్షణ జరిగింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె కిట్‌ను ధరించి ప్రాక్టికల్‌గా చూపించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది గీత కార్మికులు చెట్టుఎక్కే క్రమంలో ప్రమాదాలకు గురవ్వడం జరిగిందని ఈ క్రమంలో అటువంటివి జరగకుండా ఉండేందుకు ఈ రక్షణ కవచ్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యస్ బి ఐ టి లో ఘనంగా ఓరియన్టేషన్ కార్యక్రమం

- ఆలోచింపచేసిన గరికపాటి సలహాలు సూచనలు
- అజ్ఞానాన్ని పారద్రోలే ఏకైక ఆయుధం విద్య : గరికపాటి

8లో



## అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### ప్రతి ఒక్కరు విద్యపై మక్కువ పెంచుకోవాలి : ఎస్సై స్వప్న

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- ప్రతి ఒక్కరూ విద్యపై మక్కువ పెంచుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని చంద్రుగొండ ఎస్సై జి స్వప్న అన్నారు. గురువారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

2లో

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



4లో

## మహిళల్లో పోరాట స్ఫూర్తిని నింపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ





**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**ఘనంగా ఐలమ్మ 129వ జయంతి**

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) –** భూమి కోసం,భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటం చేసి, మహిళల్లో పోరాట స్ఫూర్తిని నింపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మ కి దళారులతో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని అన్నారు. ఆమె పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు దక్కిందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని, ఆమె పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,కార్యాలయ ఏవో జయరాజు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



మొదటి పేజీ తరువాయి

తమ ప్రాంతానికి కొత్తవారు, అనుమానిత వ్యక్తులు, ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ఇక్కడ ఆశ్రయం కల్పించిన అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు కుటుంబ నియంత్రణ తప్పనిసరిగా పాటించాలన్నారు. ముగ్గురు పిల్లలు వద్దు, ఇద్దరు పిల్లలు ముద్దు, అనే నినాదం పాటించాలన్నారు. తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. నాగరికతకు దూరంగా ఉంచకుండా అందరితో పాటు సమాజంలో తమ పిల్లలు ఉండేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పోడు పేరుతో కొత్తగా అడవులను నరికితే ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించేది లేదన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న చిన్నారులందరికీ బిస్కెట్లు, చాక్లెట్లు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రైటర్ కోటి, కానిస్టేబుల్స్ రామ్ లాల్, సురేష్, గ్రామస్తులు బొర్రా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన తాండ్ర వినోద రావు





**బిజెపి పార్టీ సభ్యత్వాల నమోదు ముమ్మరం**

**చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఖమ్మం పార్లమెంటు స్థానానికి బిజెపి పార్టీ నుంచి పోటీ చేసిన తాండ్ర వినోద రావు విస్తృతంగా పర్యటించారు.పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలను ఆన్లైన్ ద్వారా నమోదు ప్రక్రియను ముమ్మరం చేసారు. ఈ క్రమంలో నున్నా రమేష్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండ్ర వినోద రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వాల నమోదు ను వేగవంతం చేసామని తెలిపారు. రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. జూన్ నెలలో మొదటి వారంలో రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా సాయన్ని ఖరీఫ్ సీజన్ కావస్తున్నా నేటి వరకు రైతులకు డబ్బులు అందచేయకుండా విస్మరించిందన్నారు.సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ లో మార్పులు చేసి లింకు కెనాల్ ద్వారా నీటిని తరలిస్తుందన్నారు.లింక్ కెనాల్ నిర్మాణానికి భూములు కోల్పోయిన జూలూరుపాడు,ఏన్కూర్ మండలాలకు చెందిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుండా మొండి వైఖరిని వ్యవహరిస్తుందన్నారు. లింక్ కెనాల్ ద్వారా నీటిని తరలిస్తూ జూలూరుపాడు మండల రైతాంగ సాగు భూములకు నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా రైతులను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం బిజెపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు,పడమటి నరసాపురం ,బేతాళ పాడు, కరివారిగూడెం, కొమ్ముగూడె, మాచినేని పేట,సూరారం, పాపకొల్లు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. పాపకొల్లు గ్రామ ప్రధాన కుడలి వద్ద చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి వినోద రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్,వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, తెల్లం నరసింహారావు, నున్న రమేష్ ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంశీ,చంద్రశేఖర్, దుదుకూరు కార్తీక్, చంద్రశేఖర్,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,భూక్య శ్రీను ,భూక్య రమేషు, నిమ్మటూరి రామారావు, భూక్య రవి, బాలకృష్ణ ,పూరే వెంకటేశ్వర్లు, రాంబాబు, చరణ్, లక్ష్మయ్య, వాసు పాల్గొన్నారు.

## జిఎం ఆఫీస్ ఎదుట బిఎంఎస్ మహా ధర్నా

**ఎస్ఓటు జిఎం బొల్లంకు వినతి పత్రం సమర్పించిన నాయని**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సీఎం పిఎఫ్ లో జరిగిన రూ 1000 కోట్ల అవినీతి కుంభకోణంపై సిబిఐచే విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్( బిఎంఎస్) ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ రేట్ పెంచాలని, సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు పరచాలని, ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ సింగరేణి యాజమాన్యం చెల్లించాలని, అన్ని ఏరియాల్లో ఆసుపత్రులను కార్పోరేట్ ఆసుపత్రులుగా మార్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి కాలరీస్ మజ్దూర్ కార్మిక సంగ్ ఉపాధ్యక్షులు (బి ఎమ్మెస్)నాయని సైదులు, జనరల్ సెక్రెటరీ పి .లీలా కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై నాగేశ్వరరావు, ఆఫీస్ ఇన్చార్జి సుమంత్, కార్యవర్గ సభ్యులు సిహెచ్ వెంకటేశ్వర్లు, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికే వన్నె తెచ్చిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** భూస్వాముల పెత్తందారీ విధానాలకు తనదైన శైలిలో ఉద్యమించి, ఉద్యమస్ఫూర్తితో మహిళా లోకానికే వన్నె తెచ్చిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అనీ డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం పాల్వంచ పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మసన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొని ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రజాకార్ల పరిపాలనలో దొరల పాలిట సింహస్వప్నంగా, వారి నాయకత్వాన్ని బలహీన పరిచి, ఆదర్శంగా నిలిచిన ఉద్యమ నేత ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో అందరూ బలహీన, వెనుకబడిన వర్గాల అభివృద్ధికై కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, వాసుమల్ల సుందర్ రావు, శనగా రాంచందర్ రావు, గంధం నరసింహారావు, విశ్రాంత ఉద్యోగి ఎస్. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–** సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం స్థానిక రింగ్రోడ్ సెంటర్లోని ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారులు ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూస్వాముల పెత్తందారీ విధానాలకు తనదైన శైలిలో ఉద్యమించి, ఉద్యమస్ఫూర్తితో మహిళా లోకానికే వన్నె తెచ్చిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని రజక వృత్తిదారులు పేర్కొన్నారు. రజాకార్ల పరిపాలనలో దొరల పాలిట సింహస్వప్నంగా, వారి నాయకత్వాన్ని బలహీన పరిచి, ఆదర్శంగా నిలిచిన ఉద్యమ నేత ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో అందరూ బలహీన, వెనుకబడిన వర్గాల అభివృద్ధికై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెసిడెంట్ బుక్కూరి బుజ్జిబాబు, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి ఆదినారాయణ, కార్యదర్శి గాడిచర్ల శ్రీను, ప్రచార కార్యదర్శి పల్లంటి రామ్సాయి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 27, సెప్టెంబర్ 2024

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ




ప్రారంభమైన ఈ ఎన్ టి సర్జరీ సేవలు

మొట్టమొదటి సారిగా ఆపరేషన్ చేసిన డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు

ఇల్లందు హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ జి. హర్షవర్ధన్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఇఎన్టి వైద్య సేవలను ప్రారంభించాలని అధికారులు సూచించడంతో మొట్టమొదటి సారిగా ఇల్లందు ఏరియా హాస్పిటల్‌లో అత్యాధునిక పరికరాలతో ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ చేశారు. గత 12 సంవత్సరాలుగా ముక్కు దిబ్బడ శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ తరచూ తలనొప్పితో బాధపడు తూన్న స్థానిక మున్సిపాలిటీ స్టేషన్ బస్తి కి చెందిన అబ్దుల్ కలీం అనే పేషెంట్‌కి బుధవారం ఆసుపత్రి నందు డిసిహెచ్ఎస్, ప్రముఖ ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ రవి తేజస్వినిల ఆధ్వర్యంలో విజయవంతంగా ముక్కుకు సంబంధించిన ఆపరేషన్ చేయడం జరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ హర్షవర్ధన్ తెలిపారు. ప్రస్తుతం పేషెంట్ పరిస్థితి ఆపరేషన్ తర్వాత నిలకడగా ఉందని, ఏజెన్సీ ఏరియా అయినా ఇల్లందులో ఇటువంటి అత్యాధునికమైన పరికరాలతో ఎండోస్కోపీ ద్వారా ఖరీదైన ఆపరేషన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో స్వయంగా చేసిన డిసిహెచ్ఎస్ రవిబాబును, ఇతర వైద్య బృందాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందించారు.

# మాతృసంస్థ సీపీఐ, ఏఐటీయూసీలో చేరిన గుత్తుల

పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించిన సాబీర్ పాషా



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** ఏఐటీయూసీ, సీపీఐలో సుదీర్ఘకాలం పనిచేసి పార్టీ వీడిన మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ తిరిగి మాతృ సంస్థలో చేరారు. ఈ మేరకు చుంచుపల్లి మండలం, బాబుక్యాంపు ఏరియాలోని సీపీఐ కార్యాలయం 'రజబ్ ఆలీ భవన్'లో గురువారం జరిగిన కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం, పేద ప్రజలకోసం పోరాడే తత్వం ఉన్న వారు బూర్జువా పార్టీలలో ఇమడలేరని అన్నారు. ప్రజలకు, కార్మిక వర్గానికి మరింత సేవలు అందించేందుకు నిర్ణయం తీసుకొని తిరిగి పార్టీలో చేరేందుకు గుత్తుల ముందుకు వచ్చారని, పార్టీ, ప్రజాసంఘాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పదవులకోసం కాకుండా ప్రజాసేవకోసం ముందుకు వచ్చేవారిని పార్టీ ఆదరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, జి.బీరస్వామి, భూక్య దస్రు, జక్కుల రాములు, యాంద్ర మహేష్, భాగం మహేశ్వరరావు, గోపి కృష్ణ, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ

ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ దిండిగల రాజేందర్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** తొలి తరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కోసం పోరాడిన నిప్పుకనిక చాకలి ఐలమ్మ అని టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫౌండర్ దిండిగల రాజేందర్ అన్నారు.చాకలి ఐలమ్మ 127 వ జయంతి సందర్భంగా జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ నాయకులు దిండిగల రాజేందర్ సిలివేరి సత్యనారాయణ, పట్టణ మండల పార్టీ శ్రేణులు గురువారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ అణిచివేతకు గురైన బలహీన వర్గాల ప్రతిఘటన పోరాటానికి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. బాంచన్ అన్న జనంతో బందూక్ పట్టించిందని, దున్నేవాడిదే భూమి అంటూ రైతులను కూలీలను ఏకం చేసి నైజాం సర్కార్ జాకీర్దారులను, విస్నూర్ రామచంద్ర రెడ్డి గుండాలను పరుగులు పెట్టించిన తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాట విప్లవయోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమెను కీర్తించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన చాకలి ఐలమ్మ పోరాట గాదను నేటి యువత చదవాలని ఆమెనుండి యువతరం మహిళాలోకం స్ఫూర్తిని పొంది అన్యాయాన్ని ప్రతిఘటించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పార్టీ రేణుక, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు కొక్కు సరిత, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బౌసింగ్, పట్టణ కమిటీ నాయకులు ఎండి జబ్బర్,అబ్దుల్ నబి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైజాం సర్కార్ పెత్తందార్లపై విజయభేరి మోగించిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ

మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు.



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** నైజాం సర్కార్ పెత్తందార్లపై జాగిర్దారులపై విజయభేరి మోగించిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోచాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా దమ్మాలపాటి ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ దమ్మాలపాటి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ జీవిత కథను ప్రతి ఒక్కరు చదవాలని తెలిపారు. తొలి తరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. నైజాం సర్కార్ లోని భూస్వాములను, జాగిర్దారులను,దేశముఖ్ లను ఒట్టి చేతులతో ఎదిరించి గెలిచిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ ను మహిళా లోకం స్ఫూర్తిగా తీసుకొని అన్యాయాన్ని అక్రమాలను ప్రతికటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ డి.ఈ మురళి, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం వారి సేవలు స్ఫూర్తి దాయకం

జిల్లా విద్యాశాఖాధి వేంకటాచారి

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలో హేమచంద్రపురంలోని జెడ్పిహెచ్ఎస్ లో 10 మంది బాలబాలికలకు 10సైకిళ్ళు ను ఎన్ఆర్ఐ రవి దేవిశెట్టి గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖాధి వేంకటాచారి హాజరై సైకిళ్లను పంపిణి చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా బాలబాలికలకు సైకిళ్ళను పంపిణి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. నేను నా దేశం అనే స్ఫూర్తితో పేదరికంతో బాధపడుతున్న బాలికల తల రాతలు మార్చే అందుకు డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, ఖమ్మం వారి సేవలు ప్రతి ఒక్కరి లో మార్పులు తీసుకొని వస్తున్నాయని. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడంలో ఈ సంస్థ సేవలు ఎంతో దోహదం చేస్తున్నాయని కొనియాడారు. పాఠశాల లోని ఫిజిక్స్ ఉపాధ్యాయులు అయిన ఇంజం . రామారావు కృషి తో మన పాఠశాల లో చదువుచున్న నిరుపేద బాలికలు 10 మందికి



10సైకిళ్లు ను రవి దేవిశెట్టి సహకారంతో డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి బండి నాగేశ్వరరావు ద్వారా ఇప్పించుట జరిగినదిని పాఠశాల ప్రధానోపాధ్యయులు యస్. శ్రీనివాస్ తెలియజేసారు. ఇంజం రామారావు ని పాఠశాల ప్రధానోపాధ్యయులు , సిబ్బంది తల్లిదండ్రులు ,గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు పాఠశాల సిబ్బంది పాల్గొని డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, ఖమ్మం వారి సేవలను కొనియాడారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ వీరనారి పోరాట పఠిమ గల చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు ఐక్యవేదిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ బరగడి దేవదానం, సభ్యులు చిటికెన ముసలయ్య, శనగ రామచందర్



రావు,నిమ్మల రాంబాబు, మాజీ సర్పంచ్ పద్మ, పాల్వంచ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు పంజాల వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

# అప్పారావుపేట పామాయిల్ ప్లాంట్‌ను పరిశీలించిన మలేషియా ఇంజనీర్‌లు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** మండల పరిధిలోని అప్పారావుపేట గ్రామంలో ఉన్న పామాయిల్ ప్లాంట్ ను వై కే ఎల్ మలేషియా ఇంజనీర్ లు గురువారం పరిశీలించారు. ఈ క్రమంలోని నూతన టెక్నాలజీ గల మిషనరీలను ఏర్పాటు చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలను పొందవచ్చునని తెలిపారు. ఈ దిశలోనే నూతన టెక్నాలజీ వస్తున్న మిషనరీ లను వచ్చే ఏడాది ఫ్రూట్ సీజన్ లో తప్పకుండా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 27, సెప్టెంబర్ 2024

## ప్రభుత్వం విద్యార్థి సమస్యలు పట్టించుకోవాలి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని బహుజన సమాజ్ నాయకులు కే. నరేష్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్స్ అందలేదని, రియంబర్స్మెంట్ ఫీజులు కూడా ఇంకా విడుదల కాలేదని, ఈ విషయమై ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించకపోవడం విద్యార్థుల దురదృష్టమని అన్నారు. అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు కూడా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని, హాస్టల్ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, కిరాయికి, లీజుకు నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు సంబందించిన నాలుగు అంశాలపై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా తరగతులు లక్ష్మీదేవి పల్లి మండలంలో గురువారం ముగిశాయి.ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకటస్వామి తెలిపారు. చేతి పంపుల మరమ్మతులు, పైపులైను లీకేజీలు అరికట్టడం, పంపుసెట్లు, ప్యానల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పిచడం జరుగుతోందన్నారు. మండల వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తూ, ఎక్కడ కూడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈవో చంద్రశేఖర్,మిషన్ భగీరథ ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలేష్,జెడ్పి సీఈఓ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటస్వామి, ఎంపీడీవో చలపతి రావు, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని బత్తుల నగర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సోడి వెంకటేష్ ఇల్లు పూర్తిగా కాలిపోయినది. ఈ విషయం తెలుసుకున్న టిటిఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ చేహన్ గురువారం రూ 5 వేలు విలువ గల నిత్యవసర సరుకులు, బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో నిరుపేద కుటుంబం దీనస్థితిలో ఉందన్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షులు పిల్లి రవి వర్మ, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ ,మాజీ ఉప సర్పంచ్ గోవిందు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ పోరాట యోధురాలు, వీర వనిత చిట్యాల(చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో తోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. పలువురు ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం జ్యోతిరాణి, కాంప్లెక్స్ హెచ్ఎం మంగిలాల్, సి ఆర్ పి పాయం అబ్బయ్య, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి





### ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

### మహాజనసభలో ఛైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంటలో గల నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయసహకార సంఘ పరపతి కార్యాలయంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోపరేటివ్ సొసైటీ అధికారిఅసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘ సభ్యులతోచైర్మన్ మాట్లాడుతూ ప్రధానంగా గత, ప్రస్తుత, పాలకవర్గంలో పని చేస్తున్న అధికారులు అవినీతి అక్రమాలపై ఏ రాజకీయ నాయకులు కానీ, రైతు సంఘాలు, సంఘ సభ్యులు, ఎవరు సహకరించవద్దని ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన అన్నారు. సంఘంలో ఉద్యోగస్తులుగా పనిచేస్తూ రైతుల సొమ్ములను లక్షల రూపాయలను స్వాహా చేస్తూ తిరిగి సంఘానికి డబ్బులు చెల్లించకుండా కోర్టును ఆశ్రయించే సంబంధిత సిబ్బందిపై జిల్లా ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లేలా మహాజనసభలో సంఘ సభ్యులు తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. అనంతరం సంఘంలో పలువురు రైతులు అడిగిన పలు సమస్యలపై ఆయన స్పందించి కొందరు సంఘ సభ్యులకు ఆర్థిక లావాదేవీలలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని, ఆఫీస్ సిబ్బంది, కొంత సాంకేతిక లోపం వల్ల పొరపాట్లు, మరికొన్ని ఇబ్బందులుజరిగిన మాట వాస్తవమేనని, ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానని, వారి సమస్యల పట్ల సత్వరమే తగిన న్యాయం చేస్తానని ఈ సమావేశంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకట్, వైస్ చైర్మన్ కమటం సురేష్, డైరెక్టర్లు ముసుకు ధనమ్మ, మంద నాగమ్మ, పినికేసి సుధాకర్ రెడ్డి, కోరెం నరసింహారావు, కురుసం లక్ష్మణస్వామి, తైద నరసింహారావు, మంద్రు రామకృష్ణ, మాజీ చైర్మన్ మద్రి మల్లారెడ్డి, సంఘ సభ్యులు మరియు రైతులు స్వర్గం బాల నరసయ్య, ముసుకుశ్రీనివాస్ రెడ్డి, మేడవరపు సుధీర్, బండారు రవీందర్ రెడ్డి, పగడాల వెంకటరెడ్డి, బిక్కసాని సత్యనారాయణ, వల్లభనేని వసంతరావు, సురకంటి ప్రభాకర్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది నాగేశ్వరరావు, బుర్రిసురేష్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు

### గుండాల సి ఐ రవీందర్



**గుండాల, సూర్య (మేజర్న్యూస్)-** అభివృద్ధిని అడ్డుకుంటున్న నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల ఎస్సై రవీందర్ అన్నారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా గురువారం మండల పరిధిలోని దామరతోగు గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి ఇబ్బందులకు గురికావద్దని హెచ్చరించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని మావోయిస్టులకు సూచించారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధాంతరం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది మంగయ్య, వెంకటేశ్వర్లు, స్పెషల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





మహమ్మద్ నగర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** మహమ్మద్ నగర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో మీ ఊరు మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే సమస్యలన్నీ సానుకూలంగా విని ఆయా శాఖల అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మమ్మద్ నగర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు గ్రామస్తులకు తెలియజేశారు. నేటి నుండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ముందుగా గ్రామానికి చేరుకోవడానికి బీటీ రోడ్డు సరిగా లేకపోవడంతో మొదటిగా బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో హెల్త్ సెంటర్ ప్రారంభించడానికి కూడా చర్యలు తీసుకుంటానన్నారు. అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డిజిటల్ కార్డు ద్వారా పలు సమస్యలు పరిష్కారం కాబోతున్నాయని ఎవరూ కూడా ఆవేదన చెందాల్సిన అవసరం లేదన్నారు. అధికారులు గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తమ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, విద్య, వైద్య, రెవిన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, ఆర్ అండ్ బి, శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, గోవింద్ రెడ్డి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు

**-కరపత్రం విడుదల చేసిన ఆలయ కమిటీ సభ్యులు**

**-ప్రతిరోజు కోలాహలంగా బతుకమ్మ ఆటపాటలు**

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

స్థానిక పట్టణంలో హనుమాన్ బజార్ నందుగల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వచ్చేనెల 03-10 -2024గురువారం నుండి 12-10 -2024 శనివారం వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు ప్రత్యేక అలంకారములతో కమిటీ వారి అధ్యక్షతన ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ బొడ్డుపల్లి వాసుదేవ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడునని ఆలయ కమిటీ చైర్మన్ బండారు తిరుపతిరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా కరపత్రం విడుదల చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 గంటలకు అమ్మవారికి పంచామృత అభిషేకం,ఉదయం 9 గంటలకు అమ్మవారి దివ్య దర్శనం, సాయంత్రం 6:30 కు అమ్మవారికి పూజా కార్యక్రమాలు,ప్రతిరోజు రాత్రి బతుకమ్మ ఆటపాటలు నిర్వహించబడ



తాయని, పాల్గొన్న మహిళలకు అమ్మవారు ధరించిన చీరలు డ్రా లో గెలుపొందిన వారికి ఇవ్వబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారు తిరుపతిరావు, అర్చకులు బొడ్డుపల్లి వాసుదేవశాస్త్రి,రంగు బట్ట రాజశేఖర్ శాస్త్రి,ఓర్సుశీను, దుర్గ,వేముల కోటేశ్వర రావు, రాములు, బాలయ్య, ఆంజనేయులు,పల్లపు కొండలు,దేవుళ్ళ కృష్ణ,నారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్26) తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు, తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను సింగరేణి రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి బస్టాండ్ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రజక సంఘం జిల్లా అధ్యక్షులు జూపల్లి కృష్ణ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా,భూస్వామ్య దొరహంకార విధానానికి ఎదుటి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో, ముందుకు సాగాలని ఆయన కోరారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తొలి ఉద్యమ ఆరంభం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జూపల్లి నాగేశ్వరరావు,తాళ్లూరు జానకి రాములు,తుపాకుల దరుగులు,తాళ్లూరి ప్రభాకర్,మల్లెల నాగేశ్వం రావు, చెరుకూరి వీరభద్రం,గోకినపల్లి నాగరాజు, ఎడారి ఉపేందర్, గ్రామ పెద్దలు అడ్డగోడ ఐలయ్య, తురక నారాయణ,సురేందర్ మనియార్,ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీవీర ప్రతాప్,ఎండి అనీఫ్ , ఎలగందుల మధు,ఆదెర్ల రాములు, చెవుల చందు,షేక్ మజీద్ పాషా,తొగర శ్రీను,గంగరబోయిన మురళి,షఫీ, యాకూబ్ అలీ,సఫావట్ నాగులు , ఖమ్మం ఆటో అడ్డ యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 26) మండలంలోని చర్లపల్లి సిపిఎం గ్రామ శాఖ మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం జెండాను గలిగా బుచ్చి రాములు ఆవిష్కరించినారు. తాటి సరోజినీ అధ్యక్ష ఆద్వర్యంలో జరిగిన మహాసభలు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కె నరేంద్ర మండల నాయకులు వజ్రామారావు దాసరి మల్లయ్యలు పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్ రావు( శేఖర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయుని కేటాయించి పాఠశాలను ప్రారంభించాలని స్థానిక రోడ్లు వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలని ఇల్లందు టు వైయస్ చర్లపల్లి గాదెపాడు మాణిక్యారం గుడి తండా ఎర్రబోడు గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్ సర్వీసులు నడపాలని అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు మంజూరు చేయాలని రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేసి రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయాలని మహాసభ తీర్మానం చేయనైనది ఈ కార్యక్రమంలో గలిగా కంసల్య బారు నరసింహారావు సుంచు రాంబాయి ఎల్లబోయిన వీరబాబు లక్ష్మయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## రైతులు పంట ఋణాలు సద్వినియోగం చేసుకోవాలి..

**-ధరణిలో నమోదు ప్రకియ ద్వారానే ఋ ణాలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి సెప్టెంబర్26) బ్యాంకు,సోసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్వి నియోగం చేసుకోవాలని సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,డీసీసీబీ మేనేజర్ బాల రవికుమార్ లు అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ..సోసైటీలో 1310 మంది రైతులకు రూ.5.13 కోట్లు ప్రభుత్వ రుణమాఫీ చేసిందని వారిలో 828 మంది రైతులకు రూ.3.84 కోట్లు తిరిగి రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు. రుణాలను ధరణి నమోదు ప్రక్రియ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మల్టీ బ్యాంకులలో రుణాలు ఉన్న రైతులు ఒకే బ్యాంకులో ఋణాలు ఉండేలా చూచుకోవాలని దాని ద్వారా రైతు చెల్లించిన7శాతం వడ్డీలో 3శాతం వడ్డీ రాయితీ వస్తుందని తెలిపారు. బ్యాంకులు రైతుల పొదుపు ఖాతాల స్తంభింపచేయటం వంటి చర్యలు చేయకుండా ఉంటారన్నారు. ఒకే బ్యాంకులో ఋణాలు పొందిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఋణాలు అందించటం జరుగుతుందని తెలిపారు. సోసైటీలోని రైతులకు మరింత ఋణసౌకర్యం కల్పించటానికి డీసీసీబీ నిధులు మంజూరు చేసిందని వాటిని సోసైటీ పాలకవర్గం తీర్మానం ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. రెన్యూవల్ చేసుకుంటేనే ఋణమాఫీ పైకం రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సోసైటీ కార్యదర్శి బొల్లు హన్మంతరావు పాల్గొన్నారు.

## కుల గణనతోనే రాష్ట్రంలో బీసీలకు న్యాయం.. ఎస్కే గౌసుద్దీన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 26) రాష్ట్రంలోని కుల గణనతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ అన్నారు. సింంగరేణి మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో కొన్ని స్థానాలు బీసీలకు కేటాయించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో బీసీలకే రిజర్వేషన్ కల్పించాలని,తద్వారా బీసీలకు న్యాయం చేసినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ ఉపసర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు,ఖలీలుల్లా ఖాన్, సద్దాం, ఫిరోజ్, దివ్యాంగుల సంఘం నేత కొణిదెల కృష్ణ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు

**- పెనుబల్లిలో స్వచ్ఛత హీ సేవ ఆరోగ్య శిబిరం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పారిశుధ్య సిబ్బంది కచ్చితంగా శారీరిక పరిశుభ్రత పాటించాలని పారిశుధ్య పనులు చేసేటప్పుడు గ్లౌజులు ధరించాలని లంక సార్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎంపీడీవో అన్నపూర్ణ ఆదేశాలతో వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్వచ్ఛత హి సేవ పక్షసోత్యవ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికుల రక్తన మూలాలను సేకరించారు. బీపీ, షుగర్, ఇతర పరీక్షలు చేసి117 మంది పారిశుధ్య కార్మికుల బ్లడ్ శాంపిల్స్ తీసి హబ్ కి పంపించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య రీత్యా పలు సూచనలు సలహాలు తెలియచేశారు. పారిశుధ్య పనుల్లో తగు జాగ్రత్తలు పాటించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీఓ ఉపేంద్రయ్య, పీహెచ్సీ సిబ్బంది ఎస్ కే బాషిరుద్దిన్, ఎమ్ఎల్ హెచ్ పి కవిత,అలేఖ్య,అశోక్, ఏఎన్ఎంలు బేగం, కృష్ణకుమారి, రాణి, సెక్రెటరీ ముస్తఫా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఐలమ్మ జయంతి వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ వీరనారి తెలంగాణ తొలి భూ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, తహసీల్దార్ గంటా ప్రతాప్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట పటిమ ధైర్యాసాహసాలు,స్ఫూర్తి దయాకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చింత సుదర్శన్ దశదిన కర్మకు ఆర్థిక సహాయం.. అజ్మీర వీరన్న

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్26) మండలంలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన చింత సుదర్శన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం దశదిన కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్,ఇన్కమ్ ట్యాక్స్ లావుడియ జీవన్ లాల్ అనుచరుడు అజ్మీరా వీరన్న ఆ కుటుంబానికి 5వేల రూపాయలను గ్రామంలోని పెద్ద మనుషులు,యూత్ సభ్యులతో కలిసి నగదును అందచేశారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ అజ్మీరా అరుణ-నరేశ్ వైద్య ఖర్చుల నిమిత్తం 5వెల రూపాయలను హాస్పిటల్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ కరణ్ సింగ్,అజ్మీరా నరేష్, భూక్యా రాంకీ,భూక్యా రవి,గ్రామ పెద్దలు విష్ణు,భద్రం, సూర్యం,అశోక్,సత్యం,రాంప్రసాద్,వేంకటేశ్వర్లు,రాజు, లక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం




మధిర, సూర్య మేజర్ న్యూస్: ఖమ్మం జిల్లా మధిర ఎర్రుపాలెం మండలాల మధ్య నిదానపురం క్రాస్ రోడ్ సమీపంలో ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బైక్ మీద వెళుతున్న వ్యక్తి ని గుర్తు తెలియని వాహనం ఢీకొనగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో వ్యక్తి తలకు తీవ్ర గాయమై మృతి చెందగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే. మధిరకు చెందిన షేక్ షారుక్ (26) అనే వ్యక్తి ఎరుపాలెం మండలం మీనవోలు నుండి మధిర వైపు మధ్యాహ్నం సుమారు3.30 నిమిషాలకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఒక భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు మధిర స్టేషన్ రోడ్ లో ఒక కంప్యూటర్ సొల్యూషన్ షాపు తడుపుతున్నాడు. మృతుడి తండ్రి, తల్లి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు.తండ్రి మీనవులు పాఠశాలలో పనిచేస్తూ ఈ మధ్యనే అనారోగ్యానికి గురై వాలంటరీ రిటైర్మెంట్ పెట్టినారు. తల్లి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నది. తండ్రి వాలంటరీ రిటైర్మెంట్ కాగితాల పనిపై షారుక్ గురువారం మధిర నుండి బయలుదేరి మీన వోలు పాఠశాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

# పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ...

## - అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఖమ్మం, (సూర్య బ్యూరో): పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కె. రవిబాబు, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేపే మెగా జాబ్ మేళా నిర్వహణ

## -జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి

ఖమ్మం, (సూర్య బ్యూరో): వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాల భర్తీకి గాను రేపు (సెప్టెంబర్ 28న) శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9063858341 నందు సంప్రదించాలని మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు

## –విద్యుత్ శాఖ జేఏవోగా ఎన్పీడీసీఎల్ సీఐటీయూ కార్యదర్శి ఎం ప్రసాద్ పదోన్నతి




ఖమ్మం, సూర్య బ్యూరో: విద్యుత్ శాఖలో వివిధ తరగతి ఉద్యోగులకు గౌరవ సిఎండి శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గత అనేక సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు ఇవ్వడం జరుగుతున్నది . ఈ క్రమంలో ఇ. సురేంద్ర ప్రమోషన్లు అందజేశారు. జిల్లాలో జూనియర్ లైన్మెన్, నుండి అసిస్టెంట్ లైన్మెన్ , లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ల ఇన్స్పెక్టర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, అకౌంట్స్ ఆఫీసర్స్, డివిజనల్ ఇంజనీర్ తది తర ఆఫీసర్ పోస్టులు పదోన్నతులు ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ప్రసాద్ ను అభినందించి జాయిన్ చేయించిన వారిలో గౌరవ ఎస్ సి ఓ .జి .శ్రీధర్, ఏ ఓ సీతారాం గోపాల్, ఆర్. సత్యనారాయణ, శేషు, మాధురి, యూనియన్ నాయకులు ముకుంద రెడ్డి, కే. నాగేశ్వరరావు, పుష్ప రాణి , గోపి రెడ్డి , పలువురు అకౌంట్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు స్టాఫు ఓ & ఎం వీరిని అభినందించినారు. అర్హత ఉన్న అందరికీ ప్రమోషన్లు ఇచ్చిన ప్రభుత్వానికి గౌరవ అధికారులకు యూనియన్ కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా శుక్రవారం విడుదల అవుతున్న సందర్భంగా ఆయన అభిమానులు, ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు రక్తదానం చేశారు. గురువారం ఖమ్మంలోని తిరుమల థియేటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వంద మందికి పైగా అభిమానుల రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షుడు ఎన్.ఎన్.ఆర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమానులు సేవా కార్యక్రమంలో ముందుంటారని అన్నారు. జిల్లాలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తుంటామన్నారు. ఎన్టీఆర్ అభిమానులుగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ, అందరికి ఆదర్శంగా ఉంటున్నామన్నారు. ఎన్టీఆర్ నటించిన ప్రతి సినిమా విడుదల సమయంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు శివారెడ్డి, సతీష్, బోస్యాదవ్, సామినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాటానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి - చాకలి ఐలమ్మ

## – ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండలంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల రజక సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వీఎం బంజర లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ఘంటా ప్రతాప్, ఎంఈఓ సత్యనారాయణ హాజరయ్యారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. సిపిఎం నాయకులు చలమాల విఠల్రావు అధ్యక్షతన జరిగిన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారిణి, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత.. సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చిట్యాల ఐలమ్మ అని చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన వీర వనిత అని అన్నారు. 1940– 44 కాలంలో విస్నూర్ లో దేశముఖ్, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల కోసం ఐలమ్మ పోరాటం చేసిందని తెలిపారు. ఆంధ్ర మహాసభ తో పాటు కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చురుకుగా పనిచేసిన ధైర్యశాలి చాకలి ఐలమ్మని కొనియాడారు. హక్కులను కాపాడుకు నేందుకు ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. భూమి నాది... వంట నాది ప్రాణం పోయిన తర్వాతే భూమి పంటను



దక్కించుకోగలరని మాటల తూటాలుగా మలుచుకొని దొరల గుండెల్లో పడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాది చాకలి ఐలమ్మ అని అన్నారు. హక్కులను కాపాడుకునేందుకు ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఐలమ్మ ఆశయాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చలమాల విఠల్రావు, గాయం తిరుపతిరావు, తడికమల్ల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు వంగ గిరిజాపతి, మల్లెల శ్రీను, మానవ హక్కుల సంఘం నాయకులు కాటినేని శ్రీనివాసులు, రజక సంఘం నాయకులు కావిటి సత్యనారాయణ, రేగుమూడి అప్పయ్య, భోగి మోహన్ రావు, భోగి నరసింహారావు, దేవరకొండ వెంకటరావు, రేగళ్ల రాధమ్మ, పంతంగి లక్ష్మి, సావిత్రి, నిమ్మల కుమారి, రేగల వెంకటేశ్వరావు, కనతాల నరేంద్ర, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం....





సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం**
**-వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు.మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత,



ప్రాంత, వర్ణ మొదలగు భేదా లను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, విద్యతో మా త్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు.విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ

# సజావుగా ఓపెన్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ**
**-తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**
ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్, జిల్లాలో పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్య, పరీక్ష నిర్వాహణకు చేస్తున్న ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న




ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు జిల్లా నుంచి 340 మంది టెన్త్ అభ్యర్థులు, 373 మంది ఇంటర్ అభ్యర్థులు హాజరు కానున్నారని, ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇంటర్ పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశామని, ఈ పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఓపెన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాప్ లను మూసి వేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద అవసరమైన భద్రత కల్పించాలని, ప్రశ్న పత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎంతో ఓఆర్ఎస్, ఇతర మందులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన మేర ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి రోజు పరీక్షా సామాగ్రిని తరలింపు చేయాలని అదనపు కలెక్టర్ పోస్టల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందజేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన త్రాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె. రవిబాబు, ఉప జిల్లా వైద్యాధికారి డా. బి. సైదులు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ ఏ. సంపత్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సతీశ్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏ.సి.జి. ఈ.కె. ధన, జిల్లా కోఆర్డినేటర్ టాస్ ఎం. పాపరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

**....జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు**
**-పాలేరు ఎడమ కాల్వ కట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**
**-శాశ్వత పరిష్కారం కోసం కట్టను 10 అడుగులు వెడల్పు పెంచుతాం, -పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కూసుమంచి మండలం హట్యాతండా లోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరిశీలిం చారు.పాలేరు ఎడమ కాల్వ కట్ట వైపు ఊట నీటిని 100 హెచ్.పీ. సామర్థ్యం గల 11 మోటార్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తి పోసే ప్రక్రియను, అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ విభాగాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. నీరు ఎలా వచ్చిందో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పాలేరు నుంచి జుజ్జులావు పేట వైపు కట్ట చివరి వరకు నడిచి కట్ట పటిష్టతను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పాలేరు ఎడమ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందిస్తామని కలెక్టర్ తెలిపారు.పాలేరు ఎడమ కాల్వ ద్వారా 2500 నుంచి 3000 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం 10.9 అడుగుల ప్రవాహం మేర నీరు విడుదల అవుతుందని అన్నారు. క్రమక్రమంగా నీటి ప్రవాహం పెంచుతూ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.వానాకాలం పంట సంరక్షణ కోసం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఇరిగేషన్ ఇఇ అనన్య, కూసుమంచి తహసీల్దార్ సురేష్, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్ బి ఐ టిలో ఘనంగా ఓరియన్టేషన్ కార్యక్రమం

**-ఆలోచింపచేసిన గరికపాటి సలహాలు సూచనలు**

**-అజ్ఞానాన్ని పారద్రోలే ఏకైక ఆయుధం విద్య,- గరికపాటి**

**ఖమ్మం, సూర్య బ్యూరో**













గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరుచుకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. గురువారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు మరియు గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2 రోజులు డిజిటల్ ఉపవాసం అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విధ్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యస్.బి.ఐ.టి. లో ఉన్నతమైన విద్యా ప్రమాణాలు పాటించటంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో నిర్విరామంగా కృషి చేస్తున్నామని, ఇటీవల కళాశాల పొందిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ మరియు యు.జి.సి అటానమస్ హెరీదా దీనికి నిదర్శనం అని, ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 శాతం అడ్మిషన్లు కలిగిన కళాశాల గా నిలవటం ఎంతో గర్వనీయమని ఇది మా కళాశాలపై భాధ్యతను పెంచిందని, తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చేందేందుకు తాము సాయశక్తుల కృషి చేస్తామని వెల్లడించారు.మన దేశంలో ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5 లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణా కార్యక్రమాలను, ఇంటర్న్షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వార బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్మెంట్స్ను ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి విశ్లేషించారు. విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విప్లవమైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ మొదలగు రంగాలలో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యాలను పెంచుకోవటంలో ధృడ సంకల్పం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల తో పాటు కళాశాలవైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమా ర్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, డా. కె. స్ఫూర్తి, డా. చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శప్రాయురాలు

## - సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సత్తుపల్లి లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గల (BSNL)ఆఫీస్ ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద అదేవిధంగా సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు వీరువాడ నాగభూషణం ఆధ్వర్యంలో వేంసూర్ రోడ్ లో గల ధోబి కానాలో చాకలి ఐలమ్మ 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిసత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారి ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీరనారి చాకలి ఐలమ్మని ఆమె యొక్క స్ఫూర్తితో మహిళ లోకమంతా అన్ని రంగాల్లో ముందుకు కొనసాగాలని వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తుందని వారు తెలిపారు.కోటి మహిళా యూనివర్సిటీని చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం దోబీ కాన లో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, పి డి ఎస్ యు నాయకులు శరత్, ఆర్టీసీ యూనియన్ నాయకులు మల్లికార్జున్, రజక సంఘం నాయకులు టోపీ శ్రీను, పంతంగి నరసింహారావు, రామ్మూర్తి బలుసుపాటి ధను,లారీ యూనియన్ అసోసియేషన్ నాయకులు పి ఎల్ ప్రసాద్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు సుబ్బారావు, మాల మహానాడు నాయకులు సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐ శ్రీను, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులతో పాటు

# రాష్ట్రస్థాయి స్కేటింగ్‌కు స్మార్ట్ కిడ్జ విద్యార్థి ఎంపిక

## - విశ్వ కార్తీక్‌ను అభినందించిన స్కూల్ కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య

**ఖమ్మం, సెప్టెంబర్ 26:**



స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థి విశ్వ కార్తిక్ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెలలో 3,4 తేదీలలో భువనగిరిలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి రోలర్ స్కేటింగ్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికయ్యాడు.ఈ నెల 22 వ తేదీన సర్దార్ పటేల్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రోలర్ స్కేటింగ్ జిల్లా స్థాయి పోటీలలో విశ్వ కార్తిక్ మూడు బంగారు పతకాలను సాధించాడు. రోడ్డు స్కేటింగ్ పోటీలలో, వన్ లాప్ స్కేటింగ్ పోటీలలో, 5 లాప్స్ స్కేటింగ్ కాంపిటీషన్ లో వరుసగా మూడు బంగారు పతకాలను సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపచేశాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థి విశ్వ కార్తీక్ ను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

తమ పాఠశాల విద్యార్థులను చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సైన్స్ ఎక్స్పో, పచ్చదనం పరిశుభ్రత, పర్వదినాల నిర్వహణ, మహనీయుల, జాతీయ పర్వదినాల నిర్వహణ, ఒలంపియాడ్ పోటీలలో ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ కార్తిక్ అభి నందన కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణను బాధ్యతగా తీసుకుందాం

## -ట్రాఫిక్ ఎస్ఐలు మదార్, నరేష్







**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**

మానవాళికి పెను ప్రమా దంగా మారు తున్న మాదక ద్రవ్యాల వినియో గాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని ట్రాఫిక్ ఎస్ ఐలు మదార్, నరేష్ లు సూచించారు. స్థానిక త్రివేణి హాస్టల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే చెడు ప్రభావాల గురించి గురువారం అవగా హన కార్యక్రమం నిర్వహి ంచారు. ఎక్కు వ శాతం యువత మా దకద్రవ్యాల విని యోగానికి అలవాటు పడి తమ బం గారు భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశలోనే చెడు సహవాసాలు చేయకుండా భవిష్యత్తును ఉన్నత మార్గంలో తీర్చిదిద్దే ందుకు కృషి చేయాలన్నారు. ఎన్నో ఆశలతో పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు ఇప్పటి నుంచే శ్రమించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా గురించి సమాచారం ఉంటే డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదు రోజులు రిమాండ్

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి శిక్ష పడినట్లు వైరా పోలీసులు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన బసవ అప్పలరాజు అనే వ్యక్తినీ పోలీసులు పట్టుకొని ఫస్ట్ అడిషనల్ కోర్టు మెజిస్ట్రేట్ మధిర ముందు హాజరు పరచగా విచారణ అనంతరం ఐదు రోజులపాటు రిమాండ్ విధించినట్టు వైరా సీఐ నూనావత్ సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా నిబద్ధతతో విధులు నిర్వహించిన కోర్ట్ కానిస్టేబుల్ నరసింహరావు ను అభినందించారు.

## ఎస్ఐని కలిసిన మండల సిపిఐ పార్టీ నాయకులు




**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ యయాతి రాజును సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐను కలుసుకున్న సిపిఐ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు సయ్యద్ సలీం, మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, పఠాన్ జలాల్, దోమల అనిల్, బలరామ్, విజయ్‌కాంత్, అబ్బాస్, వెంకటేశ్వరావు, చెన్నారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆటలు పాటల పోటీలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో మంచి కంఠం నగర్లో గల ఆరిఫా రోషిని వృద్ధుల ఆశ్రమంలోజిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు ఆశ్రమ నిర్వాహకులు ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలోవృద్ధాశ్రమంలో వయోవృద్ధుల చేత క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం, మెహరాజ్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మేలుకొలుపుయాత్రను జయప్రదం చేయండి

### మాదిగ జే.ఏ.సీ. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని మల్లెమడుగు గ్రామంలో మాదిగ జేఏసీ ముఖ్యనాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు దేపంగి వెంకటరమణ మాట్లాడుతూ డాక్టర్ పిడమర్తిరవి నాయకత్వంలో మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని, జిల్లా యూనిట్ గా తీసుకొని యస్.సి.వర్గీకరణచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దీనిలో భాగంగా చేపడుతున్న మాదిగల మేలుకొలుపు రెండవ షెడ్యూల్డ్ యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగ జే.ఏ.సి.జిల్లా నాయకులను,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిపాటి సైదులు, నంద్ర నరేషు,గోడ్ల నర్సింహరావు, వీరయ్య, లక్ష్మణ, నాగేశ్వరరావు, పండు, తదితరులు పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బెటాలియన్ కమాం డెంట్‌హోడి .శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహఐలమ్మహభూస్వాములకు ,రజాకార్లకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను , పోరాట స్ఫూర్తిని ప్రపంచానికిహా చాటిన నిప్పుకనికని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాం డెంట్ అబ్దుల్ రషిద్, ఆర్.ఐలు జి.వి రామారావు, శ్యాం ప్రసాద్, హరేంద్రనాథ్ ఆర్.ఎస్.ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ టి జంక్షన్ బోడు రోడ్డులోని ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఈఈ

**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)–** వలిగొండ నుంచి కొత్తగూడెం వరకు నిర్మించనున్న 930 పి నేషనల్ హైవే రోడ్డులో టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డులో వై జంక్షన్ కింద మార్కింగ్ చేసిన ఇళ్లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, నేషనల్ హైవే ఖమ్మం ఈఈ యుగంధర్, డిఈ శైలజ గురువారం సందర్శించి పరిశీలించారు. బోడు రోడ్డులో హైవేకు సంబంధం లేకుండా మెయిన్ రోడ్ నుంచి 300 మీటర్ల వరకు ఒక వైపే రోడ్డును నెట్టేసి కొలతలు పెట్టడంతో 11 ఇళ్లకు పైగా భారీగా నష్టం జరగనుందని ఎమ్మెల్యే ఈఈ కి వివరించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును రెండు వైపులా 50 అడుగుల మేర తీసి ఎవరికీ నష్టం జరగ కుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఈఈని కోరారు. ఈఈ రహదారి అంతగా రద్దీగా ఉండదని ఇన్ని ఇళ్లకు నష్టం కలిగిస్తూ రోడ్ నిర్మించిన ఉపయోగం లేదని ఈఈ పరిశీలించాలని కోరారు.



ఈఈ యుగంధర్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ఎవరికీ నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

### నివాళులు అర్పించిన ఎంపీడీఓ రవీంద్రరెడ్డి

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం, అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డీ వీరవనిత ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు సర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఐలమ్మ చేసిన విరోచిత పోరాటం తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా చాకలి



ఐలమ్మ ఉద్యమ స్పూర్తి ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీడీఓ తో పాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## నికర లాభాల నుండి 33శాతం లాభాలు చెల్లించాలి

### డైరెక్టర్ (పా) కు వినతిపత్రం అందించిన టిబిజికెఎస్ నేతలు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి సంస్థకు 2023 –24ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రూ.4701 కోట్ల నికర లాభాల నుంచి కార్మిక వర్గానికి 33శాతం లాభాల వాటాలు చెల్లించాలని టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు సంస్థ డైరెక్టర్ (ఫా) వెంకటేశ్వరరెడ్డికి వినితి పత్రాన్ని అందించారు. ఈ ఆర్థిక సంవత్సరం సంస్థలకు వచ్చిన లాభాల నుంచి రూ.1551కోట్లను కార్మికులకు 33శాతం లాభాల వాటాను అందించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సంస్థ సాధించిన లాభాల నుండి గత ఏడాది 32శాతం చోప్పున కార్మికులకు లాభాల వాటాలను చెల్లించడం జరిగిందని ఈవిషయం ఆనాడు జాతీయా కార్మిక సంఘాల నాయకులకు కూడా తెలునన్నారు. ప్రస్తుతం గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియుసి, ప్రాంతీయ గుర్తింపు సంఘంగా ఉన్న



ఐఎన్‌టియుసి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చెప్పుచెతల్లో ఉంటు ప్రభుత్వంతో పాటు సింగరేణి యాజమాన్యం కార్మికవర్గానికి తీరని అన్యాయం చేస్తున్నప్పటికి నోరు మేదపకపోవడం విచారకరమన్నారు. అలాగే యాజామాన్య ప్రకటించిన లాభాలనుండి 33శాతం లాభాల వాటా పంచుతున్నట్లుగా చెప్పుతుండటాన్ని సమర్ధించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మశ్రీనివాస్, పి.కిరణ్, రాసురి శంకర్, బి.తరవికుమార్, కె.విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం వద్ద ధర్నా






### జిఎంకు వినతి పత్రం అందించిన మొగిలిపాక

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** దేశవ్యాప్తంగా బొగ్గుగనుల్లో పనిచేస్తున్న కార్మికవర్గానికి జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు నిరసనగా బిఎంఎస్ జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనల్లో భాగంగా ఆ సంఘం కొత్తగూడెం ఏరియా కమిటి ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో గురువారం జిఎం కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొగిలిపాక, సింగరేణి కోల్‌మైన్ కార్మికసంఘ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరి టి.ఎస్.పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ సిఎంపిఎఫ్‌లో జరిగిన అవినీతిపై సిబిఐతో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే దోచుకున్న సొమ్మును మొత్తంగా రికవరి చేయాలని కోరారు. అంతేకాకుండా సింగరేణి సంస్థ ప్రకటించిన లాభాలపై కూడా కార్మికుల్లో గంధరగోళం నెలకొందని దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంస్థకు వచ్చిన లాభాలపై కార్మికులకు వాస్తవ పరిస్థితులను వివరించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన బకాయిలను త్వరితగతిన ఇప్పించాలని, సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రీజనల్ ఇంచార్జ్ చందర్, ఆర్‌సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ ఎస్.శ్రీనివాస్, పివికె–5 ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు, బి.రమేష్, స్వప్న, బి.అరవింద్, రమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి

### ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వేతనాల పెంపుదలకు,పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఫారెస్ట్రీ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత దసరా పండుగ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5000లు ఇన్సెంటివ్ కింద చెల్లిస్తున్నారని ఇది ఏఐటియుసి గుర్తింపు సంఘం సాధించిన విజయమని తెలిపారు. గతంలో కూడా బ్యాంకు వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ అమలు,హాస్పటల్ పుస్తకాలు తదితర హక్కులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని అమలు చేయించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సమస్యలను పరిష్కరించుకోవడానికి, ఈ ఎస్ఐ అమలు ,వేతనాల పెంపు తదితర సమస్యలను పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు,ఆదిలక్ష్మి ,సుజాత, రంజిత్, సురేష్, మణెమ్మ, రమేష్,రాము, సాగర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సీనియర్ పాత్రికేయులు రాము మృతి



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణంలో గత 15 యేళ్ళుగా పత్రిక రంగంలో పనిచేసిన మిద్దె రాము (45) గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వివిధ పత్రికల్లో పనిచేస్తూ తోటి పాత్రికేయులకు, రాజకీయ పార్టీల నాయకులకు తలలో నాలుక మాదిరిగా ఉంటూ యాజమాన్యం నిర్ధేశించిన విధంగా వార్తలు సేకరించి పలువురి మన్ననలను పొందారు. ఈ క్రమంలో చుంచుపల్లి మండలపరిధిలోని 3 ఇంక్లైన్ నుండి కొత్తగూడెం వైపు వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలతో ఉన్న రామును మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోపాలమిత్ర లను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయండి

### కనీస వేతనం రూ 24 వేలు ఇవ్వాలి



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాలమిత్ర సంఘం సభ్యులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని గోపాలమిత్ర సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి వచ్చిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణను చంద్రుగొండ మండల గోపాలమిత్ర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గోపాల మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకి వినతిపత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోపాలమిత్రకు కనీస వేతనం రూ 24 వేలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. అలాగే పెండింగ్ వేతనాలను కూడా విడుదల చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాలమిత్ర సంఘం సభ్యులను పశు సంవర్ధక శాఖలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని. వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సంఘం సభ్యులు ఆకుల శ్రీనివాసు, ప్రశాంత్, సందీప్, రాము, సురేష్, వెంకటేశ్వర్లు, రవి, తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖ న్యాయవాది అంకం మల్లేష్ ఆకస్మిక మృతి



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెంకు చెందిన సీనియర్ న్యాయవాది అంకం మల్లేష్ (45) గురువారం గుండెపోటుతో అకస్మికంగా మరణించారు. గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు హుటహుటిన మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సదరు ఆసుపత్రి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహిస్తుండగానే మరణించినట్లు ధృవీకరించారు. మల్లేష్ మృతిపట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణతో పాటు ఇతర న్యాయవాదులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.ద

# పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) –** హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దని ఆర్యవైశ్య మహాసభ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద మండల ఆర్యవైశ్యులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని దేశం నిర్వహించదగ్గ మహా నాయకుడు అన్నారు భాషా ప్రయోక్తి రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడే, కాక స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మహాత్మా గాంధీ నుంచి ప్రశంసలు అందుకున్న వ్యక్తి అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని నిర్ణయించడాన్ని యావత్ ఆర్యవైశ్యుల తో పాటు తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచిన చేయాలని చేయాలని, తెలంగాణకు చోరవరం ప్రతాపరెడ్డి అందించిన సేవల జ్ఞాపకార్థం వేరే ఏదైనా కొత్త ప్రాజెక్టుగా పేరు పెట్టి సముచిత స్థానం గౌరవం కల్పించాలని సూచించారు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు గుర్తు చెప్పేలా యూనివర్సిటీకి యధాతథంగా పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా గాంధీ, దోసపాటి రాంబాబు, జంగాల శ్రీనివాసరావు, దోసపాటి శంకర్రావు, సభ్యులు వనమా వెంకటేష్ బాబు, వనమా శ్రీను, దారా ప్రవీణ్, ప్రదీప్, సునీల్, గొళ్ళ పుల్లారావు, శ్రీనివాసరావు, సాయి, రవికుమార్, దుర్గారావు, శేషగిరిరావు, ఆంజనేయ వరప్రసాద్, ముక్తేశ్వరరావు, జగన్మోహన్రావు, నాగేశ్వరావు, కృష్ణారావు, తేజ మూర్తి, రాఘవ, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు పాషాని సన్మానించిన ముస్లిం సోదరులు

### పాషా మరెన్నో పదవులు వరించి ఉన్నత శిఖరాలకెదగాలి





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిదిలోని జాకారం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న మహమూద్ పాషా ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అమృతరావు ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం ఆళ్ళపల్లి కి చెందిన ముస్లిం సోదరులు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అవార్డు గ్రహీత పాషాని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి మొహమ్మద్ నయీమ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహమ్మద్ అతహర్ , ఆర్.ఎం.పి మొహమ్మద్ ఖాలిద్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు ఇస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పాషా మాత్రమే ఎన్నిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు . జాకారం పాఠశాలలో అంకిత భావంతో పనిచేస్తూ , ఏజెన్సీలో ఆదివాసీ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పాషా ఆళ్ళపల్లి మండలంలోఉండటం గర్వంగా ఉందన్నారు. అయన చేస్తున్న ప్రకృతి , పర్యావరణ సేవలకు గాను ప్రపంచ పర్యావరణ సంస్థ వారు తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కో ఆర్డినేటర్ గా నియమించడం హర్షణీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సాబీర్,ఎండి ముజహార్, షేక్ ఖదీర్, షేక్ ఇమ్రాన్, షేక్ గౌస్ పాషా, మొహమ్మద్ అఫ్రోజ్, సయ్యద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# లాభాలు వాటా కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలి- ఐఎఫ్టియు వినతి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సులబ్, నర్సరీ, ఓ.బీ, కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని డైరెక్టర్' పా 'వెంకటేశ్వరరావు కు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మెమోరాండం ఇవ్వడం జరిగిందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ గురువారం తెలిపారు.ప్రకటించిన లాభాల లో సులబ్, నర్సరీ, ఓ.బి, లలో పనిచేసే ఓవర్ బర్డెన్ కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల వాట చెల్లించా లని కోరడం జరిగిందని తెలిపారు. 2023 – 24 వార్షిక లాభాలలో కాంట్రాక్ట్ కార్మికు లకు సంబంధించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చెల్లించాలానే నిర్ణయం ఆహ్వానించదగ్గ విషయం, అయినప్పటికీ సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సులబ్ కార్మికులు నిత్యం దుర్గంధం వేదజల్లే ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ జీవిస్తున్నా రని పర్మనెంట్ కార్మికులకు, పర్మనెంట్ కార్మికుల కుటుంబాలకు,బస్తీలో నివసిస్తున్న ప్రజలకు కార్మికులకు సేవలు అందిస్తున్నా రని నర్సరీ కార్మికులు మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడడం లో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ రోజులలో పర్యావరణం అనేది చాలాముఖ్యమైన అంశమని అన్నారు. అలాగే ఓ.బి కార్మికులు బొగ్గును వెలికితీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తు న్నరని, కార్మికులకు కూడా లాభాల్లో వాటా ఇవ్వా లని డైరెక్టర్ పాకు కార్మికుల కష్టాలను వివ రించడం జరిగిందని డి.ప్రసాద్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 27, సెప్టెంబర్ 2024

# తక్షణమే రైతు భరోసా నిధులు రైతు ఖాతాల్లో వెయ్యాలి




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు తక్షణమే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేయాలని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా చెయ్యాలని, కొత్త రుణాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షులు బచ్చల సారన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందని ఈ వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభమై నాలుగు నెలలు అవుతున్నప్పటికీ రైతు భరోసా రైతుల ఖాతాలో వేయకపోవడంతో రైతులకు పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యాపారస్తులని ఆశ్రయించాల్సి వచ్చిందని రైతు భరోసా పథకం ద్వారా వెంటనే ఎకరాకు రూ 7500 లు రైతు ఖాతాలో వేయాలని అన్నారు. రైతు రుణమాఫీ పథకం నత్త నడకన నడుస్తుందని తక్షణం రెండు లక్షల రూపాయలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల మూలంగా రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు మొక్కజొన్న, వరి పంటకు రూ 50 వేలు, మిర్చి పత్తి పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య, మండల నాయకులు ఈసం మంగన్న, పాయం ఎల్లన్న, కల్తీ మల్లన్న, వాగబోయిన సుందర్రావు, పర్షిక పొట్టయ్య, గోగ్గల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో తాండ్ర నాగబాబు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తాండ్ర నాగబాబు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైనటువంటి, ప్రతిభావంతమైనటువంటి పోరాట పటిమా గురించి తెలియజేసారు. ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రావూరి వీరభద్రం, పతంగి రామకృష్ణ, రాజయ్య భవాని, వాణి, లక్ష్మీ, సఖినాభి ,మహబూబి, రెండవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డిఏలు విడుదల చేసి,పిఆర్సిని ప్రకటించాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతీరామ్**



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేసి టీజీ రెండో పి ఆర్ సి ని 50% ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీచర్స్ సర్దుబాటు జీవో 25ను రద్దుచేసి టీచర్స్ ట్రాన్స్ఫర్స్ లో వచ్చినటువంటి టీచర్స్ అందరినీ బదిలీ చేసి నూతన డిఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు.విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:3 ఉండడం సరైనది కాదని ప్రతి ప్రైమరీ పాఠశాలకి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి 40 మందికి పైగా ఉన్న విద్యార్థుల చోట ముగ్గురు ఆ తర్వాత ప్రతి 20 మందికి ఒక ఉపాధ్యాయులు ఉండేలాగా ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ జిల్లా సీనియర్ ఉపాధ్యాయులు జితేందర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి సురేష్, బి నాగేశ్వరరావు, బి బొజ్జ సమ్మక్క, నాగు ఈశ్వరి, రాము, కృష్ణమూర్తి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులందరికీ, లాభాలలో వాటా ఇవ్వాలి

**పిఎస్ సి డబ్ల్యుయూ ఐఎఫ్ టియూ ఆధ్వర్యంలో డైరెక్టర్ (పా)కి వినతి పత్రం**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఐఎఫ్ టి యు, ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో కొత్తగూడెం, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈవినతి పత్రం కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, షేక్ యాకుబ్ షావలి, కొత్తగూడెం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు, ఆర్ మధుసూదన్ రెడ్డి, పెద్ద బోయినసతీష్ వివరిస్తూ సింగరేణి చరిత్రలో కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా ప్రకటన చేయడం సింగరేణిలో గుర్తించదగిన విషయమన్నారు. సింగరేణిలో విప్లవ కార్మిక సంఘాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు కూడా ప్రభుత్వం సింగరేణి మీద ఒత్తిడితోనే ఈ ప్రకటన చేయవలసి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం గత చైర్మన్ మీదా అనేక ర కాల ఒత్తిడి చేసిన పెడచెవిన పెట్టారని అన్నారు. అందుకనే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు కూడా గత ప్రభుత్వాన్ని పక్కన పెట్టారని గుర్తు చేశారు. సింగరేణి ఓబి, కన్వీనియన్స్, కోల్ ట్రాన్స్పోర్ట్, వేబ్రిడ్జ్, లోడింగ్ అన్లోడింగ్, సులబ్, సోలార్, ట్యాగ్ సిస్టం తదితర సింగరేణిలోనీ అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులకు ఏషరతులు, విధించకుండా పేచీలు, పెట్టకుండా, ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ లాభాలలో వాటా ప్రకటించినందుకు వివాదం లేకుండా అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులకు ఒక్కొక్కరికి రూ 5,000వేలు అందే విధంగా చూడాలని సింగరేణి అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఈహక్కును ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో కాంట్రాక్టు కార్మికులకోసం లాభాలలో వాటా కేటాయించడాన్ని చూస్తే కార్మికుల మీద మంచిసదాభిప్రాయంతో సానుకూలంగా కనిపిస్తున్నదని అన్నారు. ఏడు సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్ట్, కార్మికుల జీతాలు పెరగలేదన్నారు. ఈ ప్రభుత్వం జీవో నెంబర్ 22 కు గెజిట్ విడుదల చేసి జీతాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పాల్గొన్నారు.

# పని ఒత్తిడితో ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య( మేజర్ న్యూస్)–** పని ఒత్తిడి తాళలేక ప్రైవేట్ బ్యాంకులో కలెక్షన్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఒక ప్రైవేట్ బ్యాంకులో కలెక్షన్ మేనేజర్ గా నిర్వహిస్తున్న వడ్లకొండ రాజు (36) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత నాలుగు, అయిదు రోజులుగా తీవ్ర పని ఒత్తిడి ఉందని, ఉద్యోగం చేయలేకపోతున్నానని కుటుంబ సభ్యులతో చెప్తూ బాధపడుతూ ఉన్నాడు. పురుగుల మందును కూల్ డ్రింక్ లో కలుపుకొని బుధవారం అర్ధరాత్రి ఇంట్లో తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు



తెలిసింది. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తగూడెంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, రెండు సంవత్సరాల బాబు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్మిక శ్రేయస్సు కోసమే లాభాల వాటలో కొత్త విధానం

**కొన్నియూనియన్లు యజమాన్యాన్ని పక్క దోవ పట్టిస్తున్నాయి**

**కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5 వేలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**ఐఎన్టియుసి సీనియర్ నాయకుడు మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కంపెనీ లాభాల వాటా విషయంలో కార్మికుల శ్రేయస్సును ఆలోచించి యజమాన్యం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందని ఐఎన్టియుసి సీనియర్ నాయకుడు మహమ్మద్ ఖాజా గౌస్ మోయినుద్దీన్ అన్నారు. 2009–10 నుండి 2023–24 వరకు కంపెనీకి వచ్చిన వాస్తవ లాభాలు, నికర లాభాల వివరాలను ఆయన వివరిస్తూ, సింగరేణికి వచ్చిన లాభాల్లో గతంలో ప్రభుత్వం వాస్తవ లాభాలు ప్రకటించే ఆనవాయితీ లేనందున నికర లాభాలు ప్రకటించి లాభాల్లో వాటా శాతం నిర్ణయించిన ప్రకారం చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి ఇచ్చిన వాస్తవ లాభాలు కార్మికులకు, ప్రజలకు సంస్థ యొక్క పరిస్థితి తెలియాలనే ఉద్దేశంతో2023–24 లో కంపెనీకి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో నుండి కొంత భాగం కంపెనీ విస్తరణ, అభివృద్ధి, ఇతర అవసరాల కోసం పక్కకు పెట్టి మిగతా వాటిని నికర లాభాలుగా ప్రకటించిన తర్వాత అందులో నుంచి 33% వాటా ఇచ్చేందుకు ప్రభుత్వం ఈనెల 20న ప్రకటించిందని అన్నారు. ఈ కొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినందున దీనిపై కొన్ని యూనియన్లు కార్మికులను పక్కదారి పట్టించే విధంగా విమర్శలు చేయడం సరి అయింది కాదని అన్నారు. అయితే వాస్తవాలను వక్రీకరించి టిఆర్ఎస్, టీబీజీకేఎస్ తో పాటు మరికొన్ని యూనియన్లు ప్రాతినిధ్య సంఘం పై విమర్శలు చేయడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు చేసే కార్మిక సంఘాలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, కార్మిక వర్గాన్ని ఆందోళనకు గురి చేసే విధానం సరి అయినది కాదని ఆయన హితవు పలికారు. కార్మిక వర్గం కూడా లాభాల్లో వాటా చెల్లింపు విషయంలో ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత 10 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు లాభాల్లో తమకు కూడా కొంత డబ్బు ఇవ్వాలని కోరుతున్నప్పటికీ గత ప్రభుత్వం గానీ, యూనియన్ నాయకులు గాని ఏమాత్రం పట్టించుకోలేదని గౌస్ మొయినుద్దీన్ విమర్శించారు.అయితే కాంట్రాక్ట్ కార్మికుల ఇబ్బందులను గుర్తించిన ప్రాతినిధ్య సంఘం నాయకులు యజమాన్యంతో సంప్రదింపులు జరపడంతో ఎప్పుడు లేని విధంగా లాభాల్లో రూ 5 వేలు ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి ఇవ్వడానికి ముందుకు వచ్చారని అన్నారు. ఈ నిర్ణయం మూలంగా రానున్న కాలంలో కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించే అవకాశాలు కూడా ఉంటాయని అన్నారు.

# సిపిఎం శాఖ మహాసభలలో ఏచూరి, ఐలమ్మలకు ఘన నివాళులు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 21 ఫీట్ శాఖా మహాసభ సందర్భంగా లాల్ మొహమ్మద్ నగర్ లోగురువారం పతావిష్కరణ చేసి మహాసభలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారీగా గుర్తింపు పొందిన చిట్యాల ఐలమ్మ జయంతి 21 ఫిట్ శాఖ 12వ మహాసభ ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ దిగ్గజం మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మూడేళ్ల కాలంలో అమరులైన సిపిఎం పార్టీ స్థానిక నాయకత్వం గుగులోత్ ధర్మ ,దేవులపల్లి యాకయ్య, కారం సంజీవయ్య ,శంకర్ ల పేరుతో మహాసభను నిర్వహించారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో చేసినటువంటి పనులను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకున్నారు. జాతీయ అంతర్జాతీయ రాజకీయాల అంశాలను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు మతోన్మాద విధానాలు కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలు




అవలంబిస్తున్నారని దానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా మహాసభలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు ,పెన్షన్లు ఇవ్వాలని తిలక్ నగర్ , విజయ లక్ష్మి నగర్ గ్రామ పంచాయతీల పరిధిలో కోతులు కుక్కల బెడద నివారించాలని, మిషన్ భగీరథ నీటిని,పారిశుధ్యం పనులు ప్రతీ రోజు చేపట్టాలని, విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ పంచాయతీల పరిధిలో అందించాలని తీర్మానించిన్నట్లు ఆయన తెలిపారు. పై సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో రానున్న కాలంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు,తాళ్లూరి కృష్ణ, మొలుగు శ్రీనివాస్, సుల్తానా, భాగ్యలక్ష్మి, గాజుల లీలా సంపత్,రాజు సత్యనారాయణ అఖిల తదితరులు పాల్గొన్నారు.

# వేలకోట్ల లాభాలొచ్చినా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచరెందుకు?



సిఐటియు-ఎస్‌సికెఎస్ కె.బ్రహ్మాచారి

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణికి 4800 కోట్లు నికర లాభాలు సాధించినప్పటికి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచటం లేదో సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెంలో సెంట్రల్ వర్కషాపు, బంగ్లోస్‌లో జరిగిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల ఆకలి బాదలు ప్రభుత్వానికి పట్టాదా అని, ఎన్నికలముందు కార్మికుల వేతనాలు వేతనాలు పెంచుతామని కాంగ్రేస్ నాయకులు ఎమ్మెల్యేలుగా పోటిచేసిన వారు చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలను ఎన్నికల్లో గెలిచిన తరువాత మర్చి పోయారా? అని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల శ్రమ లేకుండా ఉత్పత్తి జరిగిందా? లాభాలు వారి శ్రమ లేకుండా ఎక్కడ నుండి వచ్చాయవో కార్మికులకు సమాధానం చెప్పాలని, రూ.4800 కోట్లు లాభాలు వస్తే మెత్తం లాభాల మీద బోనస్ చెల్లించకుండా సగం లాభాలపై బోనస్ ప్రకటించటం అన్యాయం కాదా....? ఆ బోనస్ కూడా కాంట్రాక్ట్ కార్మికులకు 5000/- ప్రకటించటం న్యాయసమ్మతంగా లేదన్నారు. ప్రకటించిన 5000/-ఇవ్వటానికి షరతు పెట్టడం మంచిదికాదని, ఎటువంటి షరతులు లేకుండా అన్నీ విభాగాల కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓబిలో ప్రత్యక్షంగా ఉత్పత్తిలో భాగస్వాములైన కాంట్రాక్టు కార్మికులకు 5000/- బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బోనస్ ప్రకటన చేసేటప్పుడు మంత్రి పక్కన కూర్చొని చప్పట్లు కొట్టిన గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నేతలు కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. జీవో నెం-22 అమలుకు ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వటం లేదో ఆర్థికమంత్రి సమాధానం చెప్పాలని, జీవో నెం-22 అమలుచేసి వేతనాలు పెంచాలని లేదంటే కోల్ ఇండియా హైపవర్ కమిటి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాల పెరుగుదల కోసం ఈ నెల 30న హైద్రాబాద్ దర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హైద్రాబాద్ దర్నా పోరుబాట కార్యక్రమంలో సిఐటియు-ఎస్‌సికెఎస్ బ్రాంచ్ కార్యదర్శి డి.వీరన్న, ఎస్‌సికెఎస్ సెంట్రల్ వర్క్ షాపు నాయకులు సంపత్, నాయకులు శ్రీనివాస్, నాగమణి, లక్ష్మి, నాగేంద్రబాబు, వెంకటేశివర్లు, కిరణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.




# కమ్యూనిటీహాల్ రెనోవేషన్ పనులను పరిశీలించిన రజాక్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కార్మిక ప్రాంతమైన రామవరంలో సింగరేణి యాజమాన్యం నిర్మించిన కమ్యూనిటీహాల్‌లో రెనోవేషన్ పనులను ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, నాయకులు పాల్గొని గురువారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్‌లో ఆధునీకరణ పనులను శుభకార్యాలకు అవసరాల నిమిత్తం నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి, కానీ ఇంకా కొన్ని పనులను చేపట్టాల్సిన అవసరం ఉన్నాయని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా బౌండరీ చుట్టూ వాల్‌పై మేష్ ఏర్పాటు చేయాలని, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలని, కోతులు రావడానికి అవకాశం ఉందన్నారు. అలాగే దొంగలు వాటర్‌ట్యాపులు ఎత్తుకుపోయే అవకాశం ఉందని, ఎంట్రన్స్‌లో రెండవ గేట్ ఏర్పాటు చేయాలని, ఆవులు, ఇతర జంతువులు రాకుండా క్యాటిల్‌గార్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలని, డైనింగ్, కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలని, ఓపెన్‌స్టేజిలో ఓపెన్ షెడ్ వేయించాలని, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలని, స్టేజ్ ముందున్న ఓపెన్‌ప్లేస్‌లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్ చేయించాలని పేర్కొన్నారు. అలాగే కమ్యూనిటీహాల్‌లో ఏ/సీలు ఏర్పాటు చేయాలని, త్వరగా కమ్యూనిటీహాల్ కార్మిక కుటుంబాలకు అందుబాటులో తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూటిక రాజేశ్వరరావు, ఎస్కే.గౌస్, ఎండి.సత్తార్ పాష, ఏం.అశోక్, సిహెచ్.కుమార్, ఎం.కొమురయ్య, తిరుపతి, రహీం, బింగి గోపాల్, పూర్ణ, భాను కమల్, జానీపాషా, ప్రసాద్, మహమ్మద్ జానీ, రాజేందర్, కొండలు, రాంధాని, శ్రీకాంత్‌శర్మ, నరేష్, జోగేశ్వరరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 జరిగే ర్యాలీని జయప్రదం చేయాలి

## సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక..



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి వద్ద జరిగిన అపచారాన్ని ఖండిస్తూ ఈ నెల 28 న సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుపనున్న ర్యాలీ జయప్రదంని చేయాలని సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం మండలంలోని రుద్రంపూర్‌లో గల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో విహెచ్‌పి ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28న యండి. ఎంజి రోడ్ లోని గణేష్ టెంపుల్ నుండి విద్యానగర్ కాలనీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు హిందువుల మనోభావాలను కించపరిచిన వారిని వారి చేష్టలను ఖండిస్తూ జరుపుకుంటున్న ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి హిందూ బంధువులందరూ పాల్గొని జయప్రదం కోరారు. ఈ సమావేశంలో కొదమసింహం పాండురంగచార్యులు, దారా రమేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్రగంటి శంకరప్రసాద్‌శర్మ, కొడమంచిలి రాధాకృష్ణశర్మ, పాలడుగు వర్ధన్‌రావు, కన్నెగంటి కృష్ణమూర్తి, యెల్దండి పూర్ణచందర్‌రావు, దండిభట్ల రామానుజన్‌కుమార్‌శర్మ, మెరుగు చింతేశ్వర్, ఎం.కిరణ్, మదన్‌రెడ్డి, ఈ.గిరిధరాచార్యులు, కొండవీటి దత్తాత్రేయశర్మ, వాసిరెడ్డి ప్రసాద్, మారుగంటి సాయిగోపాలఆచార్యులు, ఇతర హిందూ సంఘములు, కుల సంఘముల పెద్దలు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ప్రశస్తియాప్ శిక్షణ తరగతులు





ఈ యాప్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు అనుకూలమైన బోధన

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రశస్త యాప్‌పై ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్లకు బడిలో చదువుతున్న విద్యార్థులకు స్క్రీనింగ్ ద్వారా గుర్తించి వారికి అనుకూలమైన బోధన చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించింది. ఈ మేరకు గురువారం ప్రశస్త యాప్ నిర్వహణపై మండలంలోని బాబుక్యాంపు స్కూల్‌లో ప్రత్యేక అవసరాలు గల రిసోర్స్ పర్సన్లు పి.సిద్దయ్య, ఆర్.సంతోష్‌కుమార్‌లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు 275 మంది గత రెండు రోజుల నుంచి శిక్షణ పొందుతున్నారని, ఈ కార్యక్రమం శుక్రవారంతో ముగియనుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి చుంచుపల్లి మండలంలో ప్రశస్తియాప్ శిక్షణ తరగతులు జరుగుతున్న తీరును కోఆర్డినేటర్ ఎస్‌కె.సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, నోడల్ అధికారి బాలాజీ, బాబుక్యాంపు ప్రధానోపాధ్యాయులు నీరజలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సిఆర్‌పిలు మధు, రవీందర్‌లు పాల్గొన్నారు.

## నేడు సాయంత్రం లకారం టాంక్ బండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ

**-జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

సెప్టెంబర్ 27న శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని లకారం టాంక్ బండ్ వద్ద సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు వివిధ రకాల కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురష్కరించుకొని ప్రపంచ పర్యాటక సంస్థ ఈ సంవత్సరం "పర్యాటకం, శాంతి" అనే అంశంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా యోచిస్తుందనీ, అందులో భాగంగా జిల్లా పర్యాటక శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో నేడు లకారం టాంక్ బండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పర్యాటక ప్రదేశ ప్రచార నిమిత్తం పులిగుండాల గుట్టలకు (కనకగిరి గుట్టలకు) పాఠశాల విద్యార్థినులకు సెప్టెంబర్ 28 శనివారం నాడు ఒక టూర్ ఏర్పాటు చేయటం జరిగిందని పర్యాటక అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన "కోనేరు"



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) -**

పట్టణంలో రామవరం లోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) గురువారం సందర్శించి ఆస్పత్రిలోని సౌకర్యాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు,రోగులు, డాక్టర్లు ఎదుర్కొన్న సమస్యలు తెలుసుకొని ప్రత్యక్షంగా చూడటానికి వచ్చానని అన్నారు. పదిమంది వైద్యులు ఉండవలసిన ఆస్పత్రిలో ఇద్దరు వైద్యులు మాత్రమే అందుబాటులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది పేషెంట్స్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన వారిని ఉన్న స్టాఫ్ సరిగ్గా ట్రీట్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయక ులు ఉమర్ ,మామిడి రాజేశ్వర్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు ,22వ వార్డు కౌన్సిలర్ మసూద్ ,రవి గౌడ్,సీనియర్ నాయకులు దొమ్మేటి నాగేశ్వరరావు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జానీ పాషా,బీసీ సెల్ జిల్లా కన్వీనర్ సత్యరాజ్,మాల మహానాడు జిల్లా కన్వీనర్ జెట్టి మోహన్,హుస్సేన్ భాయ్, హరి సింగ్,కళ్యాణ్, మల్లారపు కొమురయ్య, గణేష్, నజీర్, సత్తిబాబు,హైమద్, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు

**-మండలంలొ నిర్వహించిన రజక సంఘం నాయకులు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండల రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినోభనగర్, పాపకొల్లు గ్రామాల్లో రజక నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాల వేసి ఆమె త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, బానిస బతుకుల విముక్తి కోసం సాయుధ చాకలి ఐలమ్మ పోరాటం చేసారన్నారు. పెత్తందారి వ్యవస్థపై ప్రాణాలకు తెగించి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆమె త్యాగాన్ని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం కోటి ఉమెన్స్ కళాశాలకు ఐలమ్మ పేరును పెట్టడం యావత్ రజక సమాజం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న రజకుల ఫెడరేషన్ ల రుణాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

**- నిరుపేద పేద వైశ్యులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా**

**- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత**

**వైరా.సూర్యమేజర్ న్యూస్::**





ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కార్పొరేషన్ నుండి నిరుపేద ఆర్యవైశ్యులకు అందేలా చేస్తానని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కాల్వ సుజాత పేర్కొ న్నారు. వైరాలో కాల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించిన అనంతరం మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులందరికీ అండగా ఉంటానని గత ప్రభుత్వం ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 25 లక్షల మంది ఆర్యవైశ్యుల మనోభావాలకు అనుగుణంగా నా సాయి శక్తుల కృషిచేసి వారికి అండగా ఉండి ఎలాంటి సమస్య వచ్చినా ముందుకు సాగుతానని కాల్వ సుజాత అన్నారు. అదిరిస్తే బెదిరిస్తేనో బెదిరే రకం కాదని నా మీద గత ప్రభుత్వం 15 కేసులు పెట్టిందని అయినా చెక్కుచెద రాని విశ్వాసంతో ఎదుర్కొన్నానని ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న నా బాణీ ని వినిపించటం ఖాయమని ఆమె తెలిపారు. కొంతమంది నాయకులుసభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని ఇటువంటి వాటిని లెక్కచేయకుండా ముందుకు సాగి వచ్చానని ఆమె తెలిపారు. ఆర్యవైశ్యులు అంటేనే గాంధీజీ వారసులని అటువంటి మహానుభావుడు పుట్టిన దేశంలో మనం ఉండటం అదృష్టమని ఆమె తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చటం బాధాకరమైన విషయం అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం 45 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర సాధించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు ఆర్యవైశ్యులకు దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు సూచించారు. ఈ సభలో స్థానిక శాసనసభ్యులు మాలో త్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికి అండగా ఉంటానని తెలిపారు ఆర్యవైశ్యులు అంటేనే సేవా మూర్తులని తన సంపాదనలో కొంత ఖర్చు చేసే మనస్తత్వం కలిగిన మనసున్న మనుషులు ఆర్యవైశ్యులని ఆయన పేర్కొన్నారు ఆర్యవైశ్యులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని తెలిపారు. అనంతరం 20 మంది నిరుపేద ఆర్యవైశ్యులకు శాశ్వత సభ్యత ధ్రువపత్రాలను సుజాత అందించారు. ఆర్యవైశ్యులకు సమస్య ఉన్నట్లయితే గ్రంధి ప్రవీణ్ కుమార్ ద్వారా తీసుకుని రావచ్చు అని ఆమె తెలిపారు అభినందన సభ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

**ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కు ఘన స్వాగతం**

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా మొట్టమొదటిసారి వైరాకు వచ్చిన కాల్వ సుజాతకు అభిమాన సంఘం ఘనంగా స్వాగతం పలికింది. తొలుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి రామాలయం దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిట్టపల్లి రాఘవరావు గ్రంధి ప్రవీణ్ కుమార్ రాయల నారాయణరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గజమాల తో స్వాగతం పలికిన అనంతరం భారీ ర్యాలీతో ఆర్యవైశ్య కళ్యాణమండ పానికి తీసుకొచ్చారు. అనంతరం వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు కాల్వ సుజాత అభిమాన సంఘం కార్పొరేషన్ చైర్మన్ ను శాసనసభ్యులు రామదాస్ నాయక్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ రాష్ట్ర టీపిసిసి అధికారి ప్రతినిధి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దొబ్బల సౌజన్య పెనుగొండ ఉపేందర్ రావ్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి శ్రీనివాసరావు తాటికొండ రాము బండారుపల్లి కృష్ణారావు మొరిశెట్టి జనార్ధన్ మైలవరపు శ్రీనివాసరావు కొణతం రాజారావు అనుమోలు కుమారి కంభంపాటి సత్యనారాయణ నాళ్ల అప్పారావు ఏడు నూతల రవి కొదుమూరు భాగ్యలక్ష్మి శేషు కుమారి రాయల ఉమారాణి గ్రంధి పద్మ తాటికొండ వాణి పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

**-నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించాలి, -ఎస్ఇ మహేందర్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**




జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో విద్యుత్ శాఖ రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ ఇ (సూపర్నెంట్ ఇంజనీర్) మహేందర్ పాల్గొని అనంతారం గ్రామ రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా పలు సూచనలు చేసారు. వ్యవసాయ మోటార్లకు నాణ్యమైన, మన్నికైన విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలన్నారు. నాణ్యతతో కూడిన వస్తువులు ఉపయోగించడం వల్ల అధిక కాలం మన్నికగా ఉంటాయన్నారు. వ్యవసాయ మోటార్ల కు కెపాసిటర్లు అమర్చడం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, కరెంట్ స్తంభాల వద్ద సాంకేతిక సమస్యలు తలెత్తితే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాల న్నారు. సమాచారం ఇవ్వకుండా కరెంటు స్తంభాలు ఎక్కడం,ట్రాన్స్ఫార్మర్లను తాకడం వంటి చర్యలకు పునుకోవద్దన్నారు. అలా చేయడం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. తరచూ విద్యుత్ ఫ్యూజ్ బాక్స్ లను పరిశీలించుకోవాలని, వ్యవసాయ మోటార్ల స్టార్టర్ బాక్సులకు ఎర్త్ వైర్ తప్పనిసరిగా సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సాంకేతిక సమస్యలు లైన్మెన్, హెల్పర్ లకు తెలపాలన్నారు. కొత్తగా 5 వందల వాట్స్ విద్యుత్ కనెక్షన్ పొందాలనుకునే పేద వారు రూ 935 లు చెల్లించి పొందాలన్నారు. విద్యుత్ కనెక్షన్ కొరకు గడువు ఈ నెల 30 వరకు ఉందని, పూర్తి సమాచారం కొరకు మండల విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించలన్నారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ లబ్ది పొందని వారు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రంగస్వామి, ఏడిఇ యాసిన్, ఏఇ సతీష్, సబ్ ఇంజనీర్ ప్రవీణ్, ఎస్ఎల్ఐ నరసింహారావు, ఎల్ఎం రమేష్, ఏఎల్ఎం భాస్కర్, రజనీకాంత్, సాధన్, నాగరాజు, షాకీర్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## మద్దినేని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామం కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని అనంతరామయ్య గారి దిశాదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి గారు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య గారు కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి గారు కామేపల్లి మండల టీం మండల సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు యూత్ అధ్యక్షులు మాజీ జెడ్పీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరామయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగినది

## సింగరేణి మండలం సిపిఎం చర్లపల్లి గ్రామ శాఖ మహాసభల ప్రారంభం



సూర్య మేజర్ న్యూస్
సూచికంగా సిపిఎం జెండాను గలిగా బుచ్చి రాములు ఆవిష్కరించినారు తాటి సరోజినీ అధ్యక్షుడు జరిగిన మహాసభలు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కె నరేంద్ర మండల నాయకులు వజ్రామారావు దాసరి మల్లయ్యలు పాల్గొన్నారు నూతన శాఖ కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్ రావు( శేఖర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయుని కేటాయించి పాఠశాలను ప్రారంభించాలని స్థానిక రోడ్లు వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలని ఇల్లందు టు వైయస్ చర్లపల్లి గాదెపాడు మాణిక్యారం గుడి తండా ఎర్రబోడు గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్ సర్వీసులు నడపాలని అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు మంజూరు చేయాలని రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేసి రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయాలని మహాసభ తీర్మానం చేయనైనది ఈ కార్యక్రమంలో గలిగా కంసల్య బారు నరసింహారావు సుంచు రాంబాయి ఎల్లబోయిన వీరబాబు లక్ష్మయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు నివాళ్లు అర్పిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిందని పేర్కొన్నారు. హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాటం, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచా యన్నారు. సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర రైతాంగ పోరాటంలో కీలకమై, బహుజనులకు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో భూమి కోసం సాగిన పోరాటం తెలంగాణలో ప్రజలకు స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం నేటి సమాజానికి ఎంతో ప్రభావ వంతమై ఉందని, నేటి తరానికి ఆమె ఆత్మగౌరవ పోరాటం ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఆమె జీవితం, సేవలు నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచాయని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలి

### -సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం




వైరా.సూర్యమేజర్ న్యూస్::
వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను, ఎన్ఎస్పీ కాలువల భూములను సర్వే చేసి ఇండ్ల స్థలాలు లేని పేద ప్రజలకు పంపిణీ చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధి లోని సిపిఐ(ఎం) పి.ఎస్-2 శాఖ, పల్లిపాడు గ్రామ శాఖల మహాసభలు జరిగాయి. మహాసభ ప్రారంభ సూచికగా సీనియర్ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, పారుపల్లి శ్రీనాథ్ బాబు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఒక వైపు నివాస స్థలాలు, ఇండ్ల లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు కొంతమంది పలుకుబడి ఉన్న వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మున్సిపాలిటీ అధికారులు స్పందించి వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పీ కాలువల భూములు, ప్రభుత్వ భూములను సర్వే చేసి ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నుతన కార్యదర్శులుగా డాక్టర్ గుడిమెట్ల మోహన్ రావు, దామా వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, రాచబంటి బత్తిరన్న, ఎస్.యం.రఫీ, మాడపాటి రామారావు, మాడపాటి వెంకటి, సామినేని నరసింహారావు, తాటి ఏసు, తాండ్ర అమీన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్ బదిలీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో లేదు

### -సిపిఎం గండగలపాడు మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



వైరా.సూర్యమేజర్ న్యూస్::
వైరా మున్సిపాలిటీ కమీషనర్ల బదిలీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.గురువారం వైరా గండగలపాడు గ్రామ సిపిఎం శాఖ మహాసభలు పల్లె బోయిన కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యాసాగర్ రావు ఆవిష్కరణ చేశారు.మహాసభలు ప్రారంభం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పడి ఆరు సంవత్సరాల పూర్తి అయితే ఇప్పటి కి పన్నెండు మంది కమీషనర్ లు వచ్చి బదిలీ పై వెళ్లారు అని రాజకీయ జోక్యం తో కమీషనర్ లు పనిచేయాలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు, వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కి వచ్చిన ఇరవై కోట్ల రూపాయలు ఖర్చు చేయకుండా వెనుకు వెళ్ళాయి అన్నారు,ఆ నిధులు వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కి తిరిగి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మధ్యలో నిలిచిపోయిన అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు చింత నిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి శాఖ కార్యదర్శి గుమ్మా నరిసింహారావు, ఇమ్మడి సుధీర్ సంక్రాంతి కృష్ణమూర్తి, దేవభక్తిని నరిసింహారావు, చేబ్రోలు కృష్ణమూర్తి, కిన్నెర మోతీ, కిన్నెర నారాయణ,చిత్తారు మురళి, కామినేని రవి ,పాపగంటి రాంబాబు, రాచ్చబంట్ల విజయ, గుమ్మా లక్ష్మి సాయి,దూద్దుకూరి వీరమ్మ, సీతారామమ్మ, ఇమ్మడి వీరభద్రం,బలేబోగు తిరుపతిరావు , ఖాజా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధనకు పోరాడాలి

### -బీసీ సంక్షేమ శాఖాధికారి జి.జ్యోతి




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
వీరవనిత , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి తో మహిళలు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో ఆసమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన జరిగిన చిట్యాల ఐలమ్మ జయంతి సభలో జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు పోరాటాల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా మహిళలకు లభించే సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకునేందుకు తోటి మహిళలను చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు , ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు ఎం.ఎఫ్.గోపీనాథ్ మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం పెట్టి చాకి విముక్తి కోసం పోరాడిన చరిత్ర ను మహిళలు విస్తృతంగా అధ్యయనం చేయాలని సూచించారు. తద్వారా తమ సమస్యల సాధనకు పాటుపడగలన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ ను తమ రోల్ మోడల్ గా చేసుకొని మహిళలు మహిళా సమస్యలపై సంఘటిత ఉద్యమాలు తలపెట్టాలని పేర్కొన్నారు. తొలుత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి . డాక్టర్ గోపీనాథ్ , వీరనారీ మణుల ఆశయ సాధన సమితి నాయకులు కేక్ కట్ చేసి , చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి , రాజ్యాంగ పరిరక్షణ అంశంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు పుల్లూరి నాగయ్య , ప్రత్యేక ఆహ్వానితులు గుంటేటి వీరభద్రం , జంగిపల్లి రవి , సమితి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జాన్ బీ,కల్పన ,జ్యోతి ,చందు, లక్ష్మి, భవాని, భావన ,శ్రీదేవి , దీనకుమారి ,లలిత, స్వాతి, మంజుల, పద్మ , బి ఝాన్సీ , వీరన్న ,శ్రీనివాస్ నాయక్, రవీందర్ నాయక్ ,గాయకులు ఫక్రుద్దీన్, రమ ,నారాయణ పాల్గొన్నారు

## వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**– ఖమ్మం ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఖమ్మం ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి ధర్నా చౌక్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఖమ్మం జిల్లా బిసి భవనము అసంపూర్తిగా ఉన్నదని భవనం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీసీలు ఏ ప్రోగ్రాం పెట్టుకున్న అక్కడ చేసుకోవటానికి అవకాశం ఉంటుందనిఖమ్మం జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు హామీ ఇచ్చినట్టుగా బీసీ కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించి నా తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోతగాని రమణ కుమార్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు నగర కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్ పాల్గొన్నారు.

## గోల్ తండాలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండా లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పంచాయతీ సిబ్బందితో పాటు ఆరోగ్య సిబ్బంది వర్కర్లతో పాల్గొన్నారు. రోడ్లను పరిసరాలను శుభ్రం చేస్తూ అదే విధంగా .తడి చెత్త పొడి చెత్త పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోల్ తండాలోసూపర్వైజర్ వినయ్ కుమారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు గ్రామస్థులకు జలుబు, దగ్గు, జ్వరం సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేశారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గుర అయ్యే అవకాశం ఉన్నందున ఈ హెల్త్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ క్యాంపులో ఆరోగ్య సిబ్బంది బిపి, షుగర్, టైఫాయిడ్, మలేరియా తదితర ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ కు హాజరైన ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వర్షాలు కురుస్తున్నందున ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో రచ్చ సీత. ఎమ్మెల్యే హెచ్ పి నాగవేణి అనిత పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఆశా కార్యకర్త లాలా పాల్గొన్నారు.

## ఆ రోడ్డుపై ప్రయాణం - వారంలో రెండుసార్లు షెడ్‌కు వాహనాలు

**-పల్లెకు చేరని ప్రగతి**
**-అధ్వానంగా మారుతున్న గ్రామీణ రోడ్లు**
**-రోడ్లపై నరకప్రాయపు ప్రయాణం**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
గ్రామీణ రహదారులు నరకానికి నకళ్లుగా మారాయి. రహదారి బాగోగులు చూసే నాథుడే లేకపోవడంతో రోడ్లు అధ్వానంగా మారిపోయాయి. అడుగుకో గుంతతో అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం నుండి కూసుమంచి వెళ్లే ప్రధాన రహదారి . ఈ రహదారిని బాగు చేయాలని స్థానికులు నెత్తినోరు మొత్తుకుంటున్నా పట్టించుకునే పాలకులు కన్పించడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు కొక్కిరేణి ఎర్రగడ్డ మధ్య ప్రధాన రహదారి తెగిపోవడంతో అధికారులు తాత్కాలిక మరమ్మత్తుగా ఎర్రమట్టి తో రోడ్డును పునర్నిర్మించారు వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్లు జారటం వాహనాలు దిగబడటం తో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. రహదారి భయానకంగా మారింది. ఈ మార్గంలో రావాలంటేనే జనం హడలిపోతున్నారు. రహదారి రెండు వైపులా కోతకు గురైంది. రోడ్డు దారుణంగా మారడంతో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇంత జరుగుతున్నా రోడ్డును బాగు చేసేందుకు పాలకులకు చేతులు రావడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు తప్పని పరిస్థితుల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటూ జనం రాకపోకలు సాగిస్తున్నారు. వీటిని బాగు చేయాలని స్థానికులు చేసిన విన్నపాలు బుట్ట దాఖలు అవుతున్నాయి. కనీసం గుంతలు పూడ్చలేని ప్రభుత్వం ఎందుకని ప్రయాణికులు నిలదీస్తున్నారు.‘ఈ రోడ్డులో తిరిగితే ప్రయాణికులే కాదు వాహనాలూ గుల్ల అవ్వాల్సిందే. కుదుపులకు ఆటోలు, బైక్‌లు వారంలో రెండుసార్లు షెడ్‌కు వెళ్లాల్సివస్తోంది. వచ్చిన ఆదాయం కంటే మరమ్మతులకే ఎక్కువ ఖర్చు అవుతుంది. అయినా మా సమస్యలు అధికారులకు కనిపించడం లేదు.’ ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు రోడ్డు సదుపాయాన్ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పార్లమెంట్ పరిధిలో ప్రతి బూత్‌లో బిజెపి సభ్యత్వ నమోదు

**–బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వర రావు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జూలూరుపాడు మండలంలోని జూలూరుపాడు, పడమట నరసాపురం, బేతాళ పాడు, కరివారి గూడెం, కొమ్ముగూడెమ్, పాత మాచిని పేట, మాచిని పేట, సూరారం, పాపకొల్లు, తుంగారం, సుజాత నగర్ గ్రామాలలో విస్తృత పర్యటన చేసి ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ప్రతి బూత్ లో సభ్యత్వ నమోదు జరగాలనే లక్ష్యంతో పార్లమెంట్ వ్యాప్తంగా గత వారం రోజులుగా విస్తృ పర్యటనలు చేస్తున్నారు. గురువారం జూలూరుపాడు మండలం లో ప్రతి బూత్ కి వెళ్లి వారే స్వయంగా సభ్యత్వాలు చేయించడం వలన బూత్ స్థాయి కార్యకర్తలకు చాలా ఆనందంగా ఉందని వారు వాపోయారు. వారు గ్రామాల్లోకి సభ్యత్వ నమోదు కొరకు వెళ్ళినప్పుడు ప్రజలు వారంతట వారే స్వయంగా బీజేపీ సభ్యత్వ తీసుకుంటున్నారని, బీజేపీ కి రాబోయే కాలం చాలా మంచి పరిణామం అని, ప్రజలు బీజేపీ వైపు మొగ్గుచూపడం మోడీ పాలనకు నిదర్శనమని ఈ సందర్భంగా వారు తెలియ చేసారు. దేశం ఆర్థికంగా, రక్షణ పరంగా, అన్నిరంగాలలో బలమైన దేశంగా ఉండాలంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని కాబట్టే సభ్యత్వ నమోదులో వినోద్ రావు సమక్షంలో ప్రజలు




స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని అన్నారు. పాపకొల్లు గ్రామంలో తెలంగాణ వీరనారి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ కు బూత్ అధ్యక్షుడు మరియు సహచర నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రసాద్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్, బుక్య రమేష్, దుద్దుకూరి కార్తీక్, సతీష్, రమేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లోనూ దసరా సెలవులను కచ్చితంగా అమలుచేయాలి

**– తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**
**– దసరా సెలవులను కచ్చితంగా అమలుచేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ పర్వదినం సందర్భ ంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవు లను ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లోనూ కచ్చితంగా అమలుపరచాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మను కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడు తూ... ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటిం చిన దసరా సెలవులు అక్టోబర్ 2 నుంచి 14 వరకు, ప్రతి ప్రైవేట్ పాఠశాల కచ్చితంగా



పాటించాలని డిమాండ్ చేశారు. దసరా సెలవుల్లో వర్క్ షాప్ లు, స్టడీ అవర్స్, ప్రత్యేక తరగతుల పేరుతో పాఠశాలలు నిర్వహించి విద్యార్థులను, ప్రైవేట్ టీచర్స్ ను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా దసరా సెలవులలో పాఠశాలలో నిర్వహిస్తే అట్టి పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ కమిషనర్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అవసరమైతే విద్యా శాఖ నిబంధనలు అతిక్రమించిన పాఠశాలల యాజమాన్యాల మీద చర్యలకై న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి నాగరాజు, సురేష్, టీ లావణ్య తదితరులుపాల్గొన్నారు.

